


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

12 శనివారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## రైస్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- **ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోవాలి**
- **అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణ, భద్రాద్రి రాములు**

**నల్లగొండ సెప్టెంబర్ 11 (సత్య నిష్ట)**

రైస్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కర్నాటి నారాయణ, రేపాల భద్రాద్రి రాములు అన్నారు. రైస్ మిల్లర్స్ ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుండి 2025 వరకు సుమారు 9 కోట్ల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం నుండి మిల్లర్లకు కేటాయించారని ఇట్టి ధాన్యలను మిల్లర్లు బియ్యంగా మార్చి 99% బాకీ ప్రభుత్వానికి సజావుగా అప్పగించడం జరిగిందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్నాటి నారాయణ , జనరల్ సెక్రటరీ రేపాల భద్రాద్రి రాములు పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో గత దశాబ్ద కాలంలో, భారత దేశంలోనే అత్యంత ఆధునిక ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలతో వందల సంఖ్యలో మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా దేశంలోనే తెలంగాణ రైతులకు అత్యధిక దరలు లభించడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి రైస్ మిల్లింగ్ పరిశ్రమ ద్వారా తెలంగాణ వినియోగదారులకు, భారతదేశం లోని ఇతర రాష్ట్రాలకు, అలాగే ఇతర దేశాలకు ఎగుమతి చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రైతులు పండించిన వరి పంటలు జాతీయ స్థాయిలో, ప్రపంచ మార్కెట్లో తెలంగాణ బియ్యానికి ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అప్పగించిన ధాన్యంను 93% సకాలంలో మిల్లింగ్ చేసి అప్పగించిన విషయం గమనించి మా పరిశ్రమ పట్ల సానుకూల ధ్రుత్పదంతో ఉండగలరని మనవి చేశారు. గత పంటల ధాన్యం నిలువలు మిల్లులలో భారీగా ఉన్నా గాని, ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, మిల్లర్లు జరీత్ 25-26 లో 73 లక్షల టన్నుల రబీ 25-26 81 లక్షల టన్నులు దాన్యాన్ని దిగుమతి చేసుకొని ప్రభుత్వ సహకారం అందించిన విషయాన్ని గమనించాలని ఎఫ్ సి ఐ లో స్థలాభావం వలన ధాన్యం నిలువలను నెలల తరబడి కాపాడుతూ మిల్లర్లు నష్టాలపాలైనా, ప్రభుత్వానికి సహకరించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యం పూర్తిగా పక్కదారి పట్టించి మోసం చేసిన మిల్లర్లను మా సంఘ సంభ్యత్వము నుండి బహిష్కరించి, ఈ సమాచారం ప్రభుత్వానికి అందించా మని అటువంటి వారిపై చర్యలు తీసుకున్న మాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. 20 24-25 తరువాత ప్రభుత్వానికి ఎటువంటి బాకీ లేని మిల్లర్ల పై వెరిఫికేషన్ చేసే ఇబ్బంది పెట్టవద్దు. ఎఫ్సిఐబి య్యం డెలివరీ చేస్తూ, వారి గోదాముల వద్ద స్థలం లేక డెలివరీలకు అంతరాయం కలుగుతున్న సందర్భం లో, బియ్యం డెలివరికి ఇంకా సమయం ఉన్న సందర్భం లో ఎటువంటి బాకీ లేని మిల్లులను వెరిఫికేషన్ చేయవలసిన అవసరం లేదని వారు తెలిపారు. రాబోయే ఖరీఫ్ 26-27 లో రైతుల వద్ద సేకరించే వరి ధాన్యాన్ని మీ గోదాముల్లో నిలువ చేసుకొని, ప్రభుత్వానికి ఎలాంటీ బకాయి లేని మిల్లర్లకు మాత్రమే దాన్యం కేటాయిం చగలరని అట్టి ధాన్యాన్ని మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యం అప్పజెప్పడం జరుగుతుందన్నారు. 2014 నుండి ప్రభుత్వానికి బకాయి పడిన 1200 మిల్లులకు తమ బకాయిలను చెల్లించడానికి బకాయి పడ్డ అ సంవత్సరానికి సంబంధించిన ఎం ఎస్ పి ధర ప్రకారం లెక్కగట్టి తమ బాకీలను రెండు వాయిదాల్లో, రెండు నెలల్లో చెల్లించడానికి వెసలుబాటు కల్పించాలని వారు కోరారు.రబీ 22-23 టెండర్ ధాన్యం కొరకు డబ్బులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించిన మిల్లర్లను అట్టి ధాన్యానికి మార్కెట్ పీజు కట్టాలని నోటీసులు జారీచేసి వారి రిజిస్ట్రేషన్లను రెన్యువల్ చేయడంలేదని ఇట్టి మిల్లర్లకు మార్కెట్ పీజు మినిహాయించే విదంగా మార్కెటింగ్ డిపార్టుమెంటువారికి తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.అలాగే గత కొన్ని సంవత్సరాల నుండి ధాన్యం అధికంగా వచ్చిన సందర్భంలో ఇట్టి ధాన్యం ను ఏఎంసి గోదాముల్లో కిరాయి లేకుండా నిలువ చేసుకోవడానికి మిల్లర్లకు జిల్లా యంత్రాగం అనుమతి ఇవ్వాలని వీటికి తగు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. అనంతరం కలెక్టర్లు అధికారులకు వినతిపత్రం అందజేశారు ఈ ధర్నాకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రేపాల భద్రాద్రి రాములు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ జూలకంటి ఇంద్రారెడ్డి, గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి , జాయింట్ సెక్రటరీ కండె రామకృష్ణ, చిట్యాల సెంటర్ అధ్యక్షులు తేరేటిపల్లి హనుమంత్ , జనరల్ సెక్రటరీ పోల పెద్దయ్యా, నకేరికల్ అధ్యక్షులు కన్మంత రెడ్డి కేశవరెడ్డి , జనరల్ సెక్రటరీ తొనుపునూరి వెంకటేశ్వర్లు , దేవరకొండ అధ్యక్షులు సముద్రాల వెంకటేశ్వర్లు , జనరల్ సెక్రటరీ శిల శ్రీనివాస్ , నల్లగొండ అధ్యక్షులు వీరుమల్ల శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ తేలుకుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాల సాధనకు టీయూడబ్ల్యూజే (ఐజేయు )రిలే దీక్షలు



- **టియుడబ్ల్యూప జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి**

**నల్లగొండ-సెప్టెంబర్ 11( సత్య నిష్ట)**

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18, 19 తేదీల్లో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియుడబ్ల్యుజె-ఐజెయూ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు దీక్షలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డికి యూనియన్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్య అయిన ఇంటి స్థలాల కేటాయింపును ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి మామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కల పరమేష్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి, వంగాల శ్రీనివాసరెడ్డి, ఉయ్యాల లింగయ్య, ఎండి సయ్యద్, దోటి శ్రీనివాస్, ఊర రమేష్, సూరారపు రాంప్రసాద్, శ్రీరామోజు కనకాచారి, ఎస్కే సలీం, వినోద్, కారింగి శ్రీను, సోమ చంద్రశేఖర్, సాగర్, యాదయ్య, డీఎస్ యాదవ్, రాజు వనమాల, పి.అశోక్ కుమార్,పుల్లెంల, కొండ నరసింహ స్వామి, రెడ్డిపల్లి యాదగిరి, దశరథ, భాస్కర్, విజయ్, జగదీశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు

**కోదాడ - సెప్టెంబర్ 11 (సత్యనిష్ఠ)** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతల పాటి వాణి అన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో శుక్రవారం విజేతలను అభినందించారు. మెడల్స్ అంద జేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు అండర్ 14 విభాగంలో కబడ్డీ, కోకో పోటీల లో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అదే విధంగా అండర్ 17 విభాగం లో, కోకో, వాలీబాల్ పోటీల లో ప్రథమ బహుమతి సాధించారు. కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. క్రీడల్లో రాణించి నైపుణ్యాల ను పెంపొందించు కోవాలని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. గెలుపు, ఓటమి సహజమని రెండింటిని సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ వైస్



ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఫిజికల్ డైరెక్టర్ సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటడంతో ఫిజికల్ డైరెక్టర్ సుశీల ను కూడా అభినందించారు.

## కీ. శే. షేక్ గఫూర్ మియా జ్ఞాపకార్థంగా అన్నదానం



నార్కెట్ పల్లి, సెప్టెంబర్ 11( సత్య నిష్ఠ )
నార్కెట్ పల్లి వాస్తవ్యులు కీ. శే. షేక్ గఫూర్ మియా ఇటీవల ఆకస్మాతుగా కళాకాత్త లో హార్ట్ ఎటాక్ తో మరణించారు, అతని జ్ఞాపకార్థంగా వారి స్నేహితులు నార్కెట్ పల్లి లారీ డ్రైవర్ యూనియన్ అంత కలిసి భిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి చికెన్ బిర్యానీ తో మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 637 రోజున అన్నదానం చేయ దం జరిగింది.లారీ డ్రైవర్ యూనియన్ వారు మాట్లాడుతూ షేక్ గఫూర్ మియా మాకు చాలా ప్రత్యేకం, వారి స్నేహం మరువలేని ది, వారి ఆత్మ చల్లగా ఉండాలి అని,అతనికి ఇష్టమైన శు క్రవారం రోజున 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో నార్కెట్ పల్లి లారీ డ్రైవర్ యూనియన్ వారు మొత్తం కలిసి కార్యక్రమం విజయవంతం చేశారు.

## వైభోగంగా వైకుంఠధామం బల్లాల సామాగ్రి



కోదాడ - సెప్టెంబర్ 11 (సత్యనిష్ట) కోదాడ నియోజక వర్గ పరిధిలోని నడిగూడెం మండలం రామాపురం గ్రామ వైకంఠ ధామం లో వైభోగంగా ఇనుప బల్లాల సామాగ్రి నీ, రామాపురం గ్రామ పూర్వికులు కుక్కడపు రామయ్య రంగ నాయకమ్మ గార్ల మరియు తుమ్మల ధనమ్మ గార్ల పేరా వారి కుటుంబ సభ్యులు, కుక్కడపు వెంకటేశ్వర్లు, తుమ్మల కోటయ్య సిమెంటు బల్లాలు ప్రజల సౌకర్యార్థం కూర్చోవడానికి వేయించారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. పుట్టి పెరిగిన ఊరికి చేసిన ఉపకారం ఎంతో అమోఘమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహా రావు కొనియాడారు.

## పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### వ్యవసాయ విస్తరణ అధికారి కొర్ర నరేష్



సత్య నిష్ఠ :తిరుమలగిరి పట్టాదారులు తప్పక రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కొర్ర నరేష్ గారు అన్నారు నెల్లికల్ క్లస్టర్లో పట్టా పాస్బుక్ ఉన్న ప్రతి రైతు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి చేయకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ ఆధార్ లింక్ తో ఉన్న మొబైల్ నెంబర్ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారి(గూజూ) వద్ద లేదా మీ సేవ కేంద్రంలో చేసుకోవాలని రైతులను సూచించారు నెల్లికల్ క్లస్టర్లో ఇప్పటివరకు 60% రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారని రిజిస్ట్రేషన్ చేయకపోతే రబి ఒ ఖరీఫ్ సీజన్లో యూరియా బుకింగ్ కూడా నిలిపివేసే అవకాశం ఉంది కాబట్టి ప్రతి రైతు వెంటనే సంప్రదించి రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని కోరారు

# వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ముందుగా పోలీస్ వారి అనుమతి పొందాలి

- **డీజే సౌండ్ సిస్టమ్ కు ఎటువంటి అనుమతి లేదు**
- **మంటపాల వద్ద ఎటువంటి గొడవలు జరిగిన కమిటీ వారే బాధ్యులు అవుతారు అంతేకాకుండా కేసులు కూడా నమోదు అవుతాయి**
- **హుజూర్నగర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చలికంటి నరేష్**



**సత్యనిష్ఠ ఆర్ సి హుజూర్నగర్:** హుజూర్నగర్ మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించే నిర్వాహ కులు ముందస్తు పోలీసు వారి అనుమతి పొంది భక్తి భావంతో పండుగ వాతావరణ ంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని హుజూర్నగర్ స్థానిక ఎస్ ఐ చలికంటి నరేష్.అన్నారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. రోడ్ల పైన ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.విద్యుత్ అవసరాల కోసం మండపాల వద్ద విద్యుత్ అధికారుల అనుమతి పొందాలని తెలిపారు. మండపాల వద్ద అశ్లీల నృత్యాలు పాటలు పెట్టవద్దని డీజే సౌండ్ సిస్టమ్ కు ఎటువంటి అనుమతి లేదని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని మండపాల వద్ద గొడవలు కొట్లాటలు జరిగితే పూర్తి బాధ్యత కమిటీ వారిదే అన్నారు. ఉత్సవ నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుపుతున్న పీర్లకొట్టం వద్ద నిమ్మతోట బజారుకు చెందిన 13 మంది ఇరువర్గాల యువకుల మధ్య పంచాయితీ జరగటంతో ఈరోజు స్థానిక తహసీల్దార్ సమక్షంలో 13 మంది పై బైండోవర్ విధించినట్లు తెలిపారు. కనుక ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ఏదైనా ఇబ్బందులు తలెత్తితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు.ప్రతి రోజు మండపాల వద్ద కమిటీ సభ్యులు నలుగురు కు తగ్గకుండా ఉత్సవాలు అయిపోయే వరకు ఉండాలని తెలిపారు.



## బిఎల్ఓలకి గౌరవ వేతనం ఇవ్వరా

సత్యనిష్ట-ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి
బి ఎల్ ఓ ల కి గౌరవ వేతనం ఇవ్వాలి అని సిఐటియు ఆధ్వర్యంలో గరిడేపల్లి తాసిల్దార్ గారికి శుక్రవారం వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమాన్నిదేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ 2013 నుండి ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉంటూ సేవలందిస్తున్న బిఎల్ఓ లకి గౌరవ వేతన ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని యాకూబ్ అన్నారు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన బిఎల్వోలు ప్రభుత్వానికి కొంత సర్వీస్ చేస్తే ప్రభుత్వం గుర్తిస్తుంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు గౌరవ వేతనం ఇస్తారు అది ఒక మంచి ఆలోచనతో గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకి ఏదో నామమాత్రంగా మొదట్లో వెయ్యి పదిహేను వందల ఇచ్చి ఇంతవరకు ఒక పైసా ఇవ్వకుండా అనేక రాజకీయ ఒత్తిడితో రోజుకు 12 గంటలు డ్యూటీ చేసుకుంటూ సేవ చేస్తున్న బీఎల్ఓ లకి వెంటనే నెలకు 20 వేల చొప్పున ప్రభుత్వం వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని ఈరోజు ఈ కార్యక్రమంలో రావుల వెంకన్న ఎం ఉమా సైదమ్మ ఎస్ నర్సిరెడ్డి జయమ్మ పద్మ వెంకన్న పాల్గొన్నారు

## పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### వ్యవసాయ విస్తరణ అధికారి ఏలూరి అరవింద్



**సత్య నిష్ఠ :తిరుమలగిరి:** పట్టాదారులు తప్పక రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఏలూరి అరవింద్ అన్నారు కొంపోల్లి క్లస్టర్లో పట్టా పాస్బుక్ ఉన్న ప్రతి రైతు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి చేయకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయన్నారు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ ఆధార్ లింక్ తో ఉన్న మొబైల్ నెంబర్ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారి(గూజూ) వద్ద లేదా మీ సేవ కేంద్రంలో చేసుకోవాలని రైతులను సూచించారు కొంపోల్లి క్లస్టర్లో ఇప్పటివరకు 65% రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారని రిజిస్ట్రేషన్ చేయకపోతే రబి ఒ ఖరీఫ్ సీజన్లో యూరియా బుకింగ్ కూడా నిలిపివేసే అవకాశం ఉంది కాబట్టి ప్రతి రైతు వెంటనే సంప్రదించి రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని కోరారు

# అంతర్జాతీయ వేదిక పై మెరిసిన కోదాడ ఉపాధ్యాయు డు చారుగుండ్ల రాజశేఖర్

- జపాన్‌లో చారుగుండ్ల రాజశేఖర్‌కు అంతర్జాతీయ పురస్కారం
- రీసెర్చ్ పేపర్ ప్రజెంటేషన్‌తో విశేష గుర్తింపు





**కోదాడ - సెప్టెంబర్ 11 (సత్యనిష్ఠ)** జపాన్ దేశంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక విద్యా అధ్యయన పర్యటనలో కోదాడకు చెందిన ప్రముఖ ఉపాధ్యాయుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగుండ్ల రాజశేఖర్ అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రత్యేక గుర్తింపు పొందారు. తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ నేతృత్వంలో సెప్టెంబర్ 5 నుండి 11 వరకు జరిగిన ఈ 7 రోజుల 'ఎక్స్‌పోజర్ విజిట్'లో జపాన్ విద్యా విధానంపై రాజశేఖర్ సమర్పించిన రీసెర్చ్ పేపర్ ప్రజెంటేషన్ విద్యావేత్తలను ఎంతగానో ఆకట్టు కుంది. అంతర్జాతీయ వేదికపై ఆయన చూపిన నైపుణ్యాన్ని గుర్తిస్తూ జపాన్ అంతర్జాతీయ విద్యాశాఖ సంచాలకులు తోసుఖా నోబో, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ లు రాజశేఖర్‌కు ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభి నందించారు. అంతర్జాతీయ స్థాయిలో కోదాడ ప్రాంతానికి, విద్యాశాఖకు ఖ్యాతి తెచ్చి పెట్టిన చారుగుండ్ల రాజశేఖర్ ను స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, విజయీభవ ట్రస్ట్, అవొపా కోదాడ, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారు గుండ్ల ప్రవీణ రాజశేఖర్, కందిబండ వెంకటేశ్వ రావు, పైడిమర్రి నారాయణ రావు, పైడిమర్రి సత్యబాబు, అవొపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్ తదితరులు అభి నందనలు తెలియజేశారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శంగా తీసుకోవాలి

- అమరజీవి అనుమాల లింగయ్య గారు పార్టీకి చేసిన సేవలు అమోఘం
- గన్నా చంద్రశేఖర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటము నిస్వార్ధంగా చేసిన పోరాటం అని,సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశాలలో చేర్చి బావి తరాలకు అందించాల్సిన అవసరం వున్నదని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 80 వ వార్షికోత్సవాల సందర్బంగా సిపిఐ గరిడేప ల్లి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ మండలంలోని పొనుగోడు గ్రామం లో, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, పొనుగోడు గ్రామ మాజీ సర్పంచ్, తన ఆస్తిలో కుమారుడితో సమానం గా పార్టీ కి ఆస్తిని పంచి ఇచ్చిన మహా మనిషి అనుమాల లింగయ్య గారి స్తూపం వద్ద ఈరోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం, 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మక మైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని ఆయన అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినారని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థానం లోని ప్రజలపై వేధింపులు,పన్నుల పై పన్నులు వేసేవారని, మహిళలను చిత్ర హింసలకు గురి చేసినారని ఆయన అన్నారు. ఆనాడు వెట్టిచాకిరీ పేరు తో ప్రజలను దోచుకునే వారని,రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని, వాటన్నిటికీ వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేసి ప్రజలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టులదని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని ఆది తప్పని, చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని ఆయన అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినారని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని ఆయన అన్నారు.4000 మంది కమ్యూనిస్టులు ఆ పోరాటంలోప్రాణాలు కోల్పోయినారని ఆయన అన్నారు. 3000 వేల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి నారని. ఆయన అన్నారు. తెలంగాణ సాయుద పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్ర వున్నదని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ సందర్బంగా అమరవీరుల స్థూపాల వద్ద, పార్టీ దిమ్మెల వద్ద ఎర్రజెండా లను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏ ఐ టియు సి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, వేశాల ఆంజనేయులు,కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, రంగాపురం గ్రామ సర్పంచ్ కట్టా కళ్యాణి,ప్రతాని సైదులు, చేవ్వా వెంకన్న, సాగి వెంకటేశ్వరావు,కుంభం వెంకటి,రెడపంగు సైదులు,పగడాల శ్రీనివాస్,బాల శౌరి, నవీన్ చారీ,అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, పంగ గోవిందు ,పంగా సైదులు, ఈశ్వరాచారీ, పంగ సైదయ్య, సోమయ్య, బండారు నాగయ్య, లక్షమయ్య,జక్కంపూడి శ్రీనివాస్,షేక్ నబి సాహెబ్, పీర్ సాహెబ్, దొండపాడు సైదులు,నబి సాహెబ్, ఈద నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ దరఖాస్తు గడువును పెంచాలి

- పింఛన్ దరఖాస్తులో కరెంట్ బిల్లు తప్పనిసరి
- ఆప్షన్ ను ఏజెన్సీ ప్రాంతం వరకు మినహాయింపు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు తేదీని పెంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు కోరారు. శుక్రవారం నాడు రేఖపల్లి కామ్రేడ్ బొప్పన భీమయ్య భవన్ లో సోయం చినబాబు అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సున్నం రాజులు మాట్లాడుతూ నూతన పెన్షన్ దరఖాస్తు చేసుకోవడం కొరకు దరఖాస్తుదారులు రోజువారి తిరగడం సరిపోతుందని, ఒకపక్క నెట్వర్క్ లేక దరఖాస్తులు తీసుకోకపోవడం ఒక సమస్య అయితే మరోపక్క వరుస సెలవులు కావడం దరఖాస్తుదారులకు పూర్తి న్యాయం జరిగే అవకాశం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దరఖాస్తు గడువు తేదీని ఈనెల చివరి వరకు పెంచి ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పింఛన్ దరఖాస్తు చేసుకునే ఆప్షన్లో విద్యుత్ బిల్లు తప్పనిసరి అని అనడం వలన కరెంటు లేని గ్రామాల ప్రజలు కరెంటు బిల్లులు లేక పింఛన్ కి దూరమయ్యే పరిస్థితిలో ఏర్పడ్డాయని, ఒకపక్క ఆ గ్రామాలకి కరెంటు ఇవ్వక మరొకపక్క పింఛను అందక తీవ్రంగా ఏజెన్సీలోని లబ్ధిదారులు ముఖ్యంగా ఆదివాసీలు, వెనుకబడిన బడుగు బలహీనవర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని వారు వాపోయారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దరఖాస్తు గడువు తేదీని ఈ నెల ఆఖరి వరకు పెంచి, ఏజెన్సీ ప్రాంతం వరకు పింఛన్ దరఖాస్తుకు కరెంట్ బిల్లు తప్పనిసరి అనే ఆప్షన్ మినహాయింపు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మండల నాయకులు పంకు.సత్తిబాబు కారం సుందరయ్య పూణెం ప్రదీప్ కుమార్ పోడియం శ్రీరామ్ మూర్తి వడ్లాది రమేష్, పులి బొజ్జి, గుండెపూడి లక్ష్మణరావు, కారం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి



- **విద్యార్థులకు యూనిఫాంలు, షూలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ**
- **పాఠశాలల్లో మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**కోదాడ -సెప్టెంబర్ 11 (సత్యనిష్ఠ)** ప్రభుత్వ పాఠశాల ల్లో చదువు కునే పేద విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వి నియోగం చేసుకొని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని 34వ వార్డు ప్రాథమిక పాఠశాల లో స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు తో కలిసి ప్రభుత్వం నుంచి సరఫరా అయిన పాఠశాల యూనిఫాం లు, షూలను విద్యార్థుల కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలో పేతానికి, విద్యార్థుల కు గుణాత్మక విద్య ను అందించేందుకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు, షూలు అంద జేస్తోందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణ తో చదువు కొని ఉన్నత లక్ష్యాలను చేరుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు, పంది తిరపయ్య, గుండెపంగు రమేష్, ఏపూరి రాజు, కాంపాటి పుల్లయ్య, కుడుముల రాంబాబు, వెంకటేష్, మహేష్, కృష్ణ మూర్తి, తిరుపతయ్య, సైదులు, అజయ్, వంశీ ఉపాధ్యాయులు, వార్డు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కూలీలకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పని చేయాలి

- **నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**కోదాడ-సెప్టెంబర్ 11 (సత్యనిష్ఠ)** వి.బి. జీ రాంజీ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 125 రోజులు పనులు కల్పించే విధంగా గ్రామ సభ ద్వారా గుర్తించిన పనులను మంజూరు చేయాలని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ అధికారులను కోరారు. శుక్రవారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉపాధి హామీ పనుల గుర్తింపు పై నిర్వ హించిన గ్రామసభ లో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతం లోని కూలీల కు ఇబ్బందులు కలగ కుండా ఉపాది హామీ పనులు నిరంతరం జరిగే విధంగా ప్రణాళికల సిద్ధం చేయాలని కోరారు. అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధి చేసుకొనేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించా లని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమా రాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనిషా ప్రదీప్, పోలేబోయిన విజయ నాగరాజు, నాగావరపు సరస్వతి రాము, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నజియా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మాజీ సర్పంచ్ చెల్లంచర్ల సత్యనారాయణ నాయకులు, కాసాని వెంకన్న, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లతీఫ్ బాబు, షేక్ జలీల్, పెరుగు ఉపేందర్, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు దున్న అర్జున్, గుండు విజయ రామారావు, అల్తాఫ్ హుస్సేన్,శ్రీరాముల శేషయ్య, శ్రీరాముల శ్రీనివాస్, రాధా, రాములమ్మ, లక్ష్మి, రేణుక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

- **టీఎస్ఓబీఎంఎంఎస్‌లో ఈ నెల 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**

**నల్లగొండ-సెప్టెంబర్ 11( సత్య నిష్ఠ)** రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, వెనుకబడిన తరగతులకు (బీసీ) చెందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందించి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టింది. బీసీ మహిళల ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు, వారి కుట్టు వృత్తిని అభివృద్ధి చేసి, ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

ఈ నేపథ్యంలో నల్లగొండ పట్టణ పరిధిలోని అర్హత కలిగిన బీసీ మహిళలు ఋూదీవీమీ పోర్టల్‌లో సెప్టెంబర్ 15, 2026లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హతలు:



1. బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళ అయి ఉండాలి.
2. ఫుడ్ సెక్యూరిటీ కార్డు (FSC) కలిగి ఉండాలి.
3. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2,00,000/-లకు మించరాదు.
4. దరఖాస్తుదారురాలి వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.
5. ఆధార్ కార్డు కలిగి ఉండాలి.

**దరఖాస్తుల సమర్పణ**

అర్హత కలిగిన మహిళలు ముందుగా TSOBMMS పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖా స్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం, సంబంధిత దరఖాస్తు ప్రతిని అవసర మైన పత్రాలతో కలిసి నల్లగొండ మున్సి పల్ కార్యాలయంలో సమర్పించాలి. కావున నల్లగొండ పట్టణ పరిధిలోని అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని, సెప్టెం బర్ 15, 2026లోగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసి, దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించా లని అధికారులు కోరారు.

# దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చాలి

- **ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

**నల్లగొండ -సెప్టెంబర్ 11 (సత్య నిష్ఠ )** ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చి ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ కేటాయించాలని కోరుతూ ఈరోజు ఇందిరాపార్క్ వద్ద జరిగిన "బీసీల ధర్మ పోరాట దీక్ష" లో పాల్గొని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణలో బీసీలను లెక్కించకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపిస్తుందని అన్నారు. కుక్కలకు నక్కలకు లెక్కలు ఉంటాయి కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం లెక్కలు లేవని అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. బీసీల లెక్కలు తేలితేనే బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక మరియు



సామాజిక రంగాల్లో సముచిత వాటా కల్పించడానికి ప్రభుత్వాలకు సరైన మార్గాలు రూపొందించే అవకాశం ఉంటుందని అన్నారు.